

# నవభూమి వరంగల్

అనుబంధం

08 ఫిబ్రవరి,2025 శనివారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


### కలెక్టరేట్లోని మొదటి అంతస్తు కార్యాలయంలో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- సమయానుగుణంగా కార్యాలయానికి హాజరు కావాలి
- 30 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసుల జారీ
- రిజిస్టరును తప్పనిసరిగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- సిబ్బంది కదలికల రిజిస్టర్ మూమెంట్



**జనగామ నవభూమి ఫిబ్రవరి 07** కలెక్టరెట్లోని మొదటి అంతస్తు కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వావ్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ విద్యా శాఖ ఉద్యాన వన శాఖ పంచాయతీ శాఖ మత్స్య శాఖ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ పట్టణ ప్రణాళిక శాఖ సహకార శాఖ చేనేత జౌళి శాఖ వైద్యారోగ్య శాఖ వ్యవసాయ శాఖ ముఖ్య ప్రణాళిక శాఖ ఖజానా శాఖ గ్రామీణాభివృద్ధి శాఖలను కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈసందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్లను క్షుప్తంగా పరిశీలించి హాజరు రిజిస్టర్లలోని ఆయా శాఖల సిబ్బంది పేర్లను చదువుతూ వచ్చారా? లేదా? అని తెలుసుకున్నారు. మొత్తం ఎంత మంది సిబ్బంది? అలాగే కార్యాలయానికి రాని వారి గురించి ఆరా తీశారు.ఈనేపథ్యంలో సమయపాలనను తప్పనిసరిగా అనుసరించాలని సిబ్బంది కదలికల రిజిస్టర్ ( మూమెంట్ రిజిస్టర్ల) ను తప్పని సరిగా నిర్వహించాలని తెలిపారు హాజరు రిజిస్టర్లను సక్రమంగా అమలు చేయాలని సెలవు లేఖలను ఖచ్చితంగా ఇవ్వాలని సమయానికి కార్యాలయానికి వచ్చి హాజరు రిజిస్టర్లలో మొదట సంతకం చేయాలన్నారు. నిబద్ధత అంకితభావంతో బాధ్యతాయుతంగా మెలగాలని కార్యాలయాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించాలని అధికారులు సిబ్బందికి సూచించారు.అదే విధంగా సమాచారం లేకుండా, సమయపాలన పాటించకుండా జిల్లా విద్యాశాఖ నుంచి 7గురు,జిల్లా సహకార శాఖ నుంచి9మంది జిల్లా మైనార్టీ శాఖ నుంచి1,జిల్లా ఎస్సి కార్పొరేషన్ శాఖనుంచి1,జిల్లా పబ్లిక్ రిలేషన్ శాఖ1,జిల్లా డీఎంహెచ్వో శాఖ నుంచి2,జిల్లా వ్యవసాయ శాఖ నుంచి3,జిల్లా ట్రెజరీ శాఖ నుంచి1మొత్త%శీ% ఆయా శాఖల నుంచి మొత్తం (25)మంది గైర్హాజరు అయ్యారని, కార్యాలయానికి రాని వారందరికీ షోకాజ్ నోటీసులను జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం




### ఉపాధి హామీ పనుల్లో కూలీల

# సంఖ్యను పెంచాలి

- పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా లక్ష్యాలను పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 07** ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని నిర్లక్ష్యం వహించకు%శీ%డా లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి కలెక్టర్ ఉపాధి హామీ పనులు, నర్సరీలపై ఏపీఓలు, సీఓలు ఈసీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులను నాణ్యతతో చేయించాలని ఈనెల15లోగా ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే జాబ్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ 100 రోజుల పని దినాలతో పాటు ఉపాధి హామీ పనులను కల్పించాలన్నారు. జిల్లాలో ఈఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన పని రోజుల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.నర్సరీలలో విత్తనాలు నాటాలని వాటికి నిత్యం నీటిని అందిస్తూ మొక్కలను పెంచుతూ రోడ్డుకు ఇరువైపులా నాటాలని తెలిపారు.వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామాల్లో పెండింగ్లో ఉన్న బోరు బావులు కాక్ పిట్స్ మురుగు కాలువల వ్యవస్థ తదితరాలపై ఉపాధి హామీ పనులను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, అడిషనల్ డీఆర్డీఏ చంద్రశేఖర్, టీఏలు ఎఫ్ఏలు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల అభ్యసనకు నూతన మార్గాలు

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో
# షీ టీం అవగాహన కార్యక్రమం

- బాలికల భద్రత షీ టీం ప్రధాన లక్ష్యం
- షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935
- కళాశాలలో కానీ, బయట కానీ, ఎవరైనా వేధించినా ధైర్యంగా ఫిర్యాదు చేయాలి
- ప్రయాణ సమయంలో టీ-సేఫ్ యాప్ ఉపయోగించడం వల్ల ప్రయాణం సురక్షితం

**మహబూబాబాద్ 07 ఫిబ్రవరి నవభూమి:** మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో షీ టీం, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగాల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం ప్రధాన లక్ష్యం అని, విద్యార్థినులు చదువుకునే దశలో చెడు ఆలోచనలకు తావివ్వకూడదని, కళాశాలలో కానీ, బయట కానీ, ఎవరైనా వేధించినా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలపై వేధింపులు జరిగినట్లయితే షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 ద్వారా ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.విద్యార్థినులు, మహిళలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రయాణ సమయంలో టీ-సేఫ్ ట్రావెల్ షేఫ్ (టి-సేఫ్) యాప్ ఉపయోగించడం వల్ల ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, పోలీస్ సహాయం అందుబాటులో ఉంటుందని వివరించారు.షీ టీం అధికారుల సూచనల ప్రకారం తమ వ్యక్తిగత సమాచారం, కుటుంబ వివరాలు, ఫోటోలు, బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు సామాజిక మాధ్యమాల్లో బహిర్గతం చేయొద్దని స్పష్టం చేశారు. అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేయకుండా సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఉమెన్ పి.ఎస్.ఎస్ఐ ఆనందం మాట్లాడుతూ విద్యార్థినులను వేధించే ఆకతాయిలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల గురించి వివరించారు. అత్యవసర సమయంలో డయల్ 100 సేవలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ పీసీ సుప్రజ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశాలపై అవగాహన కల్పించగా, భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ భరోసా విధులు, పోక్సో చట్టాలు, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి






వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ పి. సదానందం, అధ్యాపక సిబ్బంది, షీ టీం సభ్యులు అరుణ, రమేష్ తదితరులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 15న జాతీయ సెలవుదినంగా ప్రకటించాలి

### అంతర్జాతీయ క్రీడాకారుడు, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ లీడర్ ఇస్లావత్ ఆలోజ్ నాయక్



**కేసముద్రం,ఫిబ్రవరి 7, నవభూమి :-** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నాడు జాతీయ సెలవు దినం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు , సేవాలాల్ మహారాజ్ , హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి భారతదేశ వ్యాప్తంగా తిరిగి యావత్ బంజారాలకు ఆదర్శపురుషుడయ్యారు. ఆంగ్లేయుల పై యుధం చేయడం ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటి బోధనలు చేశారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకొని జాతి చరిత్రను భారతదేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించేందుకు సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరారు.

## ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన విలేజ్ కేసముద్రం ముఖ్య నాయకులు



**కేసముద్రం,ఫిబ్రవరి 07,నవ భూమి :-**నేడు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో విలేజ్ కేసముద్రంకి శివాలయాని 50 లక్షల రూపాయలు మరియు పితిరి వాగు నుండి లచమ్మ గేట్ వరకు 2 కోట్ల రూపాయలు రోడ్డు మంజూరు చేసిన శుభ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి ధన్యవాదాలు తెలిపిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంకపల్లి నారాయణరెడ్డి,వేముల శ్రీనివాస్ రెడ్డి, కనుకుల రాంబాబు, మరియు గ్రామ పెద్దలు పోలపల్లి చెన్నారెడ్డి, సట్ల నరసయ్య, కొప్పుల వెంకట్ రెడ్డి, కదిరే చక్రపాణి, బుర్ర నాగిరెడ్డి, పోలేపల్లి యాకూబ్ రెడ్డి, కొలిపాక బాబు, కమటం సురేందర్, పోలపల్లి సంజీవరెడ్డి, కాటం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## కస్తూర్భా పాఠశాల విద్యార్థినులకు ఆట వస్తువులు అందజేత : ఎస్సై మేకల లింగారెడ్డి

**పాలకుర్తి నవభూమి జనవరి 07** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం ఎస్సై లింగారెడ్డి విద్యార్థినులకు ఆట వస్తువులు వాలీబాల్ నెట్టును అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా ముందుండాలని ఈ విధంగా ఉన్నప్పుడే శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని సూచించారు. స్పెషల్ ఆఫీసర్ నవీన మాట్లాడుతూ ఎస్సై లింగారెడ్డి మంచి మనసుతో విద్యార్థినిలు ఆడుకోవడానికి నెట్టు,వాలీబాల్ అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభ్యసనకు నూతన మార్గాలు

### జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి సమీక్ష

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 7, నవభూమి:** మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి శుక్రవారంఉదయం కలెక్టరేట్ లోని విద్యాశాఖ కార్యాలయం నుండి జూమ్ సమావేశం ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, విద్యాశాఖ ప్రోగ్రాం అధికారులు తో సమీక్ష నిర్వహించారు.సమావేశంలో పదో తరగతి విద్యార్థుల ఫలితాలను మెరుగుపరిచేందుకు ఐఎఫ్పీ ప్యానెల్స్ ను పూర్తిగా వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు ఉత్తేజం కలిగించేందుకు బెస్ట్ విషెస్ - ఆల్ ద బెస్ట్ సందేశాలను ప్రదర్శించాలని పేర్కొన్నారు. తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థులను తల్లిదండ్రులతో మాట్లాడి కౌన్సిలింగ్ ద్వారా ప్రోత్సహించి వారి ప్రదర్శనను మెరుగుపరిచేలా చూడాలని సూచించారు.ఫౌండేషనల్ లిటరసీ %�ű% న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ఐపి) లో విద్యార్థుల బేస్‌లైన్ %ఉ% మిడ్‌లైన్ ఫలితాల నమోదు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో (పీజీఐ) ప్రచేష్ట 1 కేటగిరీలో ఉన్న మహబూబాబాద్ జిల్లా ను దక్ష స్థాయికి తీసుకెళ్లేలా ప్రణాళికలు అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో డైట్ మెనూ షెడ్యూల్ అమలు, మౌలిక వసతుల కల్పన, చిన్న చిన్న మరమ్మతుల ప్రతిపాదనలు, క్రీడా కార్యకలాపాలు,





మార్షల్ ఆర్ట్స్ కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై కార్యాచరణ చేపట్టాలని సూచించారు.విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు ఐఎఫ్పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్) %ఉ% ఎల్ఎంఎస్ (లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్) ను పూర్తిగా వినియోగించాలని స్పష్టం చేశారు. ఇంటర్నెట్ సౌకర్యం లేకుండానే ఎల్ఎంఎస్ ద్వారా పాఠ్యాంశాలు బోధించవచ్చని, ఇది భవిష్యత్ నేర్చుకునే విధానాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ మైదానం చంద్రశేఖర్ ఆజాద్, క్వాలిటీ కోఆర్డినేటర్ అప్పారావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఎస్ఐ శివకుమార్‌కు ప్రతిష్ఠాత్మక ఖాన్ బహదూర్ అజిజుల్ హక్ ట్రోఫీ








**మహబూబాబాద్ ఫిబ్రవరి 07, నవభూమి:** మహబూబాబాద్ జిల్లా ఫింగర్ ప్రింట్ యూనిట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఈద శివకుమార్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా ఫింగర్ ప్రింట్ బోర్డు పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు ప్రతిష్ట తీసుకొచ్చారు.ఈ విజయానికి గుర్తింపుగా నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ), న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో జనవరి 30-31 తేదీల్లో జరిగిన 25వ అఖిల భారత ఫింగర్ ప్రింట్ బ్యూరో డైరెక్టర్ల సమావేశం సందర్భంగా ప్రతిష్ఠాత్మక ఖాన్ బహదూర్ అజిజుల్ హక్ ట్రోఫీని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదుగా అందుకున్నారు.ఎస్.ఐ శివకుమార్ విజయం పై తెలంగాణ నేర పరిశోధన విభాగం డీజీపీ శిఖా గోయల్, రాష్ట్ర ఫింగర్ ప్రింట్ బ్యూరో డైరెక్టర్ ఎం.డి. తాతారావు, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ పురస్కారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలుస్తోందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రతిభావంతులను మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.

## గూడూరు మండలంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

### ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**మహబూబాబాద్ / గూడూర్ నవభూమి :-**గూడూరు మండలంలోని సీతా నాగారం గ్రామాం దస్రుతండా కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తొలి ఏడాది కాలంలోనే ప్రజా పాలన, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్యా మురళి నాయక్ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, , వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కొమ్మలు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ ,మండల నాయకులు, గ్రామ నాయకులు వివిధ సంఘాల నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు ప్రభుత్వ హాస్పటల్‌లో అవస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన

### ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్

### విద్యార్థులకు వైద్య సేవలు చేసి తన వృత్తిని చాటుకున్న ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్



**మహబూబాబాద్ /గూడూర్ , నవభూమి :-** గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన గురుకులంలో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురికాగా వెంటనే గమనించిన సిబ్బంది హుటాహుటిన గూడూరు ప్రభుత్వ తరలించారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ విద్యార్థులను పరామర్శించారు.అంతేకాకుండా తానే స్వయంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి తన వృత్తిని చాటుకున్నారు.అంతేకాకుండా విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.గతంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ సర్కార్ విద్యకు పెద్దపీట వేస్తుందని కొంతమంది అధికారులు నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నరని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు .ఇప్పటికైనా గత ప్రభుత్వంలో వ్యవహరించిన విధంగా కాకుండా, పద్ధతిలో మార్పు అవసరమని ఆయన హెచ్చరించారు.ఇప్పుడు ఐదుగురి కండిషన్ మాత్రం సంతృప్తిచారంగానే ఆరోగ్యంగానే ఉన్నారు, ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చంద్ రెడ్డి,జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్వర్లు, వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, యువజన మండల అధ్యక్షులు బొల్లోకొండ మధు,కాంగ్రెస్ నాయకులు కొమ్మలు నాయక్,వీరస్వామి,మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు పొందడం ఎంతో ఆనందం

### కందుకూరి.వెంకటేశ్వర్లు



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 07** ఫ్యూయల్ ఆఫ్ ది ఫ్యూచర్ ప్రొడక్షన్ మీద పరిశోధనకు గాను రసాయనశాస్త్రంలో డాక్టరేట్ను పొందడం ఎంతో అనందంగా ఉన్నదని కందుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో వాడే శిలాజ ఇంధనాల వల్ల భూవాతావరణం కలుషిత మవుతుందని ముఖ్యంగా వాతావరణంలోకి కార్బన్ డై ఆక్సైడ్ విడుదల కావడం వల్ల భూ వాతావరణం వేడెక్కిపోతూ .గ్లోబల్ వార్మింగ్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయన్నారు.దీనిని తగ్గించ డానికి స్టడీస్ ఆన్ మీథేన్ డికంపోజిషన్ ఓవర్ నికెల్ బేస్డ్ హెటిరోజినెస్ కాటలిస్ట్స్ ఫర్ మాలిక్యులర్ హైడ్రోజన్ ప్రొడక్షన్. అనే అంశం పై పరిశోధన చేసి తక్కువ ఖర్చుతో ఫ్యూయల్ ఆఫ్ ది ఫ్యూచరయిన శుద్ధ హైడ్రోజన్ ఉత్పత్తిపై చేసిన పరిశోధనకు గాను జిల్లాలోని స్టేషన్ఘన్పూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన తనకు అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగిందన్నారు ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అలేర్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులను నిర్వహిస్తున్నానని తెలిపారు.రీసెర్చ్ సూపర్ వైజర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసిటికల్ కెమిస్ట్రీ, తెలంగాణ విశ్వవిద్యాలయం డిచ్పల్లి, నిజామాబాద్, తెలంగాణా ఈఫైనల్ వైవాకు ప్రొఫెసర్ ఎస్.జ్యోతి, ప్రిన్సిపాల్,అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కాకతీయ విశ్వవిద్యాలయం ఎక్స్టర్నల్ ఎగ్జామినర్గా వ్యవహరించానని తెలిపారు.జనగామ జిల్లాకు చెందిన తనకు డాక్టరేట్ రావడం పట్ల స్నేహితులు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నారన్నారు.

## చిన్నారి నూతన పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 07** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రం బృందావన్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన గాదేపాక భాస్కర్ శిరీష దంపతుల కుమార్తె అయిన చిన్నారి నూతన పుష్పాలంకరణ వేడుకలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సంస్కృతికి, సంప్రదాయాలకు మన జీవన విధానంలో ఎంతో ప్రాధాన్యత ఉందని,ఇటువంటి వేడుకలు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోండి

### మహాముత్తారం తహసిల్దార్ శ్రీనివాస్

**మహాముత్తారం ఫిబ్రవరి7 నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నదన్న విషయం అందరికీ తెలిసిందే, మహాముత్తారం మండల ప్రజలు నేటి నుండి కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా పెళ్లయిన వాళ్లు ఇంతకుముందు రేషన్ కార్డులో పేరు ఉంటే స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో డిలీట్ చేసుకుని అప్లై చేసుకోవాలన్నారు. పిల్లల పేర్లు రేషన్ కార్డులో లేకపోతే యాడ్ చేసుకోవచ్చు అన్నారు. కుటుంబంలో ఎవరైనా చనిపోతే వాళ్ళ పేర్లు రేషన్ కార్డును డిలీట్ చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఎవరు తొందర పడవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని తహసిల్దార్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకుందని అందరికీ రేషన్ కార్డులు అందుతాయని తెలియజేశారు.

## నిలిచిన డీసీఎం... ఆగిన ఊపిరి

**మహబూబ్‌నగర్, నవభూమి:** రోడ్డుపక్కన అర్ధరాత్రి డీసీఎం వా హనాన్ని పార్క్ చేశారు. మూలమలుపు నుంచి వేగంగా రోడ్డుపైకి వచ్చిన ద్విచక్ర వాహనం రోడ్డుపై ఆగి ఉన్న డీసీఎం గమనించేలోపే కంట్రోల్ కాక ఢీకొట్టింది. ఈ ప్ర మాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు వైద్యవిద్యార్థుల తలలు పగిలి తీవ్ర రక్త స్రావంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి 2 గంటల తరువాత మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో చోటుచేసుకున్న ది. నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన ఎన్ శశాంక్(19), నల్గొండ జిల్లా కొం డమల్లెపల్లికి చెందిన బి జ్ఞానేశ్వర్(19)లకు మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళా శాలలో బీఎస్సీ ఏహెచ్ఎస్(అలైడ్ హెల్త్ సైన్సెస్)లో సీట్లు రావడంతో జిల్లా కేంద్రం లోని షాషాబ్‌గుట్టలో అద్దెగది తీసుకున్నారు. వీళ్ళు మొదటి సంవత్సరం కావడంతో ఇంకా తరగతులు ప్రారంభం కాలేదు. గురువారం ఓరియెంటేషన్ క్లాస్ జరగాల్సి ఉంది. శుక్రవారం నుంచి రెగ్యులర్‌గా క్లాస్‌లు ప్రారంభం కానున్నాయి. ఇంతలోనే ఈ ఘోరం జరిగిపోయింది. పోలీసుల వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి తరువాత మెడికల్ షాప్‌లో మె డిసిన్ కోసం జ్ఞానేశ్వర్, శశాంక్‌లు ద్విచక్ర వాహనంపై షాషాబ్‌గుట్టలో తాము నివా సం ఉంటున్న గది నుంచి బయటకు వచ్చారు. వాహనంపై వచ్చిన వారు ప్రధాన రహదారిపైకి వచ్చి బస్టాండ్‌వైపు వేగంగా మళ్ళగానే ఎదురుగా మలబార్ గోల్డ్ షాపు ముందు ఆగి ఉన్న డీసీఎంను అంతే వేగంగా ఢీకొట్టారు. ఆ సమయంలో ఆ వాహ నం అక్కడ ఆగి ఉన్నదా, కదులుతున్నదా అన్న విషయం గ్రహించేలోపు వాహనం వేగంగా వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇద్దరి తలలు పగిలి తీవ్ర రక్తస్రావం జరిగింది.

# చేనేత అభయ హస్తం పథకంలో తెలంగాణ నేతన్న పొదుపు

## జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు:పి.చౌడేశ్వరి

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 07** చేనేత అభయహస్త పథకంలో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు పథకమును (2) సంవత్సరముల కాల వ్యవధికి పునః ప్రారంభించబడినదని ఈయొక్క అవకాశాన్ని చేనేత కార్మికులు సద్వినియోగ పరచుకోగలరని జిల్లా సంచలకులు పి.చౌడేశ్వరి తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,చేనేత వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు సాంఘిక భద్రత కల్పించడం పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. సహకార రంగముతో పాటు సహకారేతర రంగంలో ఉన్నటువంటి చేనేత కార్మికులు సంబంధిత రంగుల అద్దకం డిజైనింగ్ వార్పింగ్ వైండింగ్ సైజింగ్ చేసే అనుబంధ కార్మికులకు ఈపథకం వర్తిస్తుంది అనితెలిపారు.కార్మికులు18 సంవత్సరాలపై బడి కనీసం 50శాతం చేనేత వృత్తి నుంచి ఆదాయం పొంది ఉండాలన్నారు.ఇందులో భాగంగా ప్రతి చేనేత కార్మికుడు ప్రతి నెల తాను సంపాదించిన వేతనం నుంచి8శాతం అర్ధి-1కు జమ చేసుకోవాలని తరువాత ప్రభుత్వం నుంచి వచ్చే 16% వేతనాలను సంబంధిత అర్ధి-2ఖాతాకు జమ చేయ బడునన్నారు..అర్హత కలిగిన చేనేత కార్మికుల కళాకారులు అనుబంధ కార్మికులు దరఖాస్తులను ఈనెల 15 లోగా సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ జనగామ కలెక్టరేట్ కార్యాలయమునకు సమర్పించ గలరని తెలిపారు.

# మెసెంజర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ

## వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన మెసెంజర్స్ యూనియన్ రాష్ట్ర భాద్యులు

**కేసముద్రం ,నవభూమి ,ఫిబ్రవరి 07:-** తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయాల్లో పనిచేస్తున్న మెసెంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరుతూ మెసెంజర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భిక్షపతి మరియు రాష్ట్ర భాద్యులు ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డిని ఈరోజు సొంత గ్రామం అర్పణ పల్లి ఇంటి వద్ద కలిసి వినతి పత్రం అందచేయడం జరిగింది. మెసెంజర్లు ఎదుర్కొంటున్న సమస్యలైన సర్వీస్ ను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్సీ లో పని చేస్తూ..చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదిస్తున్న మెసెంజర్లకు వేతన సవరణ లో న్యాయం చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

ఈ మేరకు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మెసెంజర్ల రాష్ట్ర వ్యాప్తంగా 467 మంది తక్కువ సంఖ్యలో ఉన్నందున వారి సర్వీస్ ను గుర్తిస్తామని అన్నారు, అదేవిధంగా వారి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపబడటానికి కృషి చేస్తామని, రెగ్యులరైజ్ చేయుటకు సీఎం కి విన్నవిస్తామని హామీ ఇచ్చారని భిక్షపతి తెలియచేసారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి వెండి కిరీటం బహుకరించిన రేణికుంట్ల వెంకట్రాజం



**మహాముత్తారం ఫిబ్రవరి7 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన జరిగిన విషయం అందరికీ తెలిసిందే, మాదిగల ఇలవేల్పు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి మహాముత్తారం మాదిగల కుల పెద్ద రేణికుంట్ల విజయశ్రీ వెంకట్రాజం దంపతులు వారి నాన్న రేణికుంట్ల లచ్చయ్య జ్ఞాపకార్థం సుమారు 1,25000 రూ" ల విలువైన వెండి కిరీటం, వెండి చెవులు అమ్మవారికి బహుకరించారు. తన కుటుంబంతోపాటు ఊరువాడ అందరూ బాగుండాలని, గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

# నేడు జిల్లా కేంద్రంలో విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**మహాముత్తారం ఫిబ్రవరి7 నవభూమి:** రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలని విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేడు నిరసన కార్యక్రమం జరుగుతుందని విద్యావేత్తలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని వాగ్దానం చేసి ఏడు శాతం మాత్రమే గత సంవత్సరం కేటాయించడం కారణంగా విద్యారంగం నిర్వీర్యమైందని ఈ సంవత్సరమైనా ఈ నెలలో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వం వాగ్దానం చేసిన 15% నిధులకు అదనంగా మరో ఐదు శాతం కలుపుకొని 20 శాతం నిధులను విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు విద్య పరిరక్షణ కమిటీ సభ్యులు పి,రమణారెడ్డి, ఎ,తిరుపతిరెడ్డి, బి సేవా నాయక్, ఎస్ ప్రవీణ్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దేవాదుల ప్రాజెక్టు కెనాల్ కాలువ పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 07** జిల్లాలోని పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో దేవాదుల ప్రాజెక్టు కెనాల్ కాలువ పంట పొలాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి శుక్రవారం పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతులకు ప్రజా ప్రభుత్వంలో ఎటువంటి ఇబ్బందులు కలగవని ఏమైనా ఇబ్బందులు కలిగితే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యన్నారాయణ,కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,ఐలమ్మ మార్కెట్ కమిటి చైర్మెన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన క్రిష్ణమూర్తి, తోడేటి చిన్న యాదయ్య, ఏలూరి యాకన్న,లోనే శ్రీనివాస్,బొందుగుల కొండయ్య,ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ పసులాది చిన్న యాకయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి రాఘవ రావు

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 07** జిల్లాలోని పాలకుర్తి మండలం శాతపురం దుబ్బతండా ఎస్పీ గ్రామానికి చెందిన భూక్య బాలు లక్ష్మీ దంపతుల ద్వితీయ కుమార్తె వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు హాజరై శుక్రవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తోడేటి చిన్న యాదయ్య, శాతపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి యాకన్న, లొనే శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్,బొందుగుల కొండన్న,గుగులోతు విజయారమేష్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కలకలం సృష్టిస్తున్న మావోయిస్టు లేఖ

**హనుమకొండ నవభూమి :** అజాం జాహి మిల్లు భూములు అన్యాక్రాంతం అయ్యాయంటూ మావోయిస్టులు విడుదల చేసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. అజాం జాహి మిల్లు కార్మికులకు సంబంధించిన భూములను కొత్త మంది వ్యక్తులు అమ్ముకున్నారంటూ జయశంకర్, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్ పేరుతో లేఖ విడుదలైంది. హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్, వరంగల్ వాసి సుద్దాల నాగరాజు మిల్లుకు సంబంధించిన కార్మిక భవనం, భూమి విషయంలో తప్పుడు పత్రాలు సృష్టించారని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. ఆ పత్రాలతో కార్మికుల భూమిని నమశ్శివాయ అనే వస్త్ర వ్యాపారికి అమ్మేశారని ఆరోపించారు. అజాం జాహి మిల్లుకు సంబంధించిన భూములు, భవనంతోపాటు విలువైన డాక్యుమెంట్లను సైతం అమ్మేశారని ఆరోపించారు.వరంగల్‌కు చెందిన సుద్దాల నాగరాజు అసంఘటిత కార్మిక సంఘం పేరుతో చలామణి అవుతూ అక్రమంగా ఆస్తులు కూడబెట్టాడని ఆగ్రహించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అజాం జాహి భూముల కబ్జాదారులను శిక్షించకుండా కొమ్ముకాస్తోందంటూ మండిపడ్డారు. పోలీసులకు కార్మికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కబ్జాదారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఆ భూమిని తిరిగి కార్మికులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు కార్మికుల పోరాటానికి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. కాగా, రాజకీయ, వ్యాపార వర్గాల్లో మావోయిస్టుల లేఖ కలకలం రేపుతోంది.

